మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 పేజీలు 8

ఎస్ఎల్‌బిసి ప్రమాదంపై

# ప్రతిపక్ష నాయకులు రాజకీయం చేయడం తగదు

- ఎనిమిది మందిని కాపాడేందుకు సహాయక చర్యలు నడుస్తున్నాయి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ప్రతిపక్ష పార్టీల నాయకులు రాజకీయం చేయడం తగదని తనలో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడేందుకు సహాయక చర్యలు నిండుస్తున్నాయని గత ప్రభుత్వం యొక్క పూర్తి అసమర్థత నిర్లక్ష్యం వల్లనే

మిగతా 2లో

# కొనసాగుతున్న అభివృద్ధి పథకాలు

- మార్చి 2 న 721కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న సీఎం
- ఎస్ఎల్‌బిసి బాధితులను కాపాడేందుకు కొనసాగుతున్న సహాయక చర్యలు
- విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి, ఎంపీ మల్లురవి
- సీఎం రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారని రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచెత్తడంతో, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలను అమలు చేస్తోందన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం నేవీ, ఎన్డీఆర్ఎఫ్ సహా 11 సంస్థలను రప్పించి బాధితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు. టన్నెల్ లో 11.8 కిలోమీటర్ల లోనికి తాను కూడా వెళ్లానని, అక్కడ భయానక పరిస్థితి నెలకొందన్నారు. దేశంలోని వివిధ సంస్థల ద్వారా నిష్ణాతులను పిలిపించి సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం ఘటన స్థలికి రాకపోయినప్పటికీ ప్రతి రోజూ సహాయ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారన్నారు. వనపర్తిలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని, తాను చదివిన పాఠశాల అభివృద్ధి సహా రూ.721 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి 14 నెలల్లో విద్యా, వైద్య, క్రీడల పరంగా సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను వనపర్తికి తెప్పించగలిగారన్నారు. జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారని, సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నారన్నారు. మొదటి సారి శాసనసభ్యులు అయినప్పటికీ నిత్యం ప్రజలతో

మిగతా 2లో

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పరీక్షల నిర్వహణ
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ ,మేజర్‌న్యూస్:** మార్చి 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె కలెక్టర్ కార్యాలయం లో మినీ సమావేశ మందిరం లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి %అ%మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలకు 22 483 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కానున్నట్లు అధికారులు వివరించారు ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ 8916 మంది, ఒకేషనల్ 2006 మంది మొత్తం 10922 మంది,రెండవ సంవత్సరం జనరల్(రెగ్యులర్) 8226, ఒకేషనల్ (రెగ్యులర్) 1721 మంది విద్యార్థులు, మొత్తం 9947 మంది విద్యార్థులు, జనరల్ (ప్రైవేట్) 1459 మంది,ఒకేషనల్(ప్రైవేట్) 155 మంది మొత్తం 1614 మంది, రెండవ సంవత్సరం రెగ్యులర్,ఒకేషనల్ జనరల్,

మిగతా 2లో



ఎస్ఎల్బిసికి వెళుతున్న

# హరీష్ రావును అడ్డుకున్న పోలీసులు

- టెన్నల్ సందర్శనకు కొంతమందికి మాత్రమే అనుమతి ఇచ్చిన పోలీసులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోగల దోమల పెంట సమీపంలోని ఎస్ఎల్‌బిసి టన్నల్‌లో చిక్కుకున్న 8 మంది సిబ్బందిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు చర్యలు చేపడుతుండగా మరోవైపు గురువారం ఉదయం బి.ఆర్.ఎస్ నేత హరీష్ రావు ఎస్ఎల్బీసీ సందర్శనకు వస్తున్న సందర్భంగా దోమల పెంట సమీపంలోని చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు అధికారులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంతో బీఆర్ ఎస్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. చివరకు దిగివచ్చిన పోలీసులు కొంతమందికి మాత్రమే అనుమతి ఇవ్వడంతో టిఆర్ఎస్ నేతలు హరీష్ రావు గువ్వల బాలరాజు తదితరులు కొంతమంది కార్యకర్తలకు ఎస్ఎల్బీసీ సందర్శనకు అనుమతి ఇచ్చారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంపొందిస్తూ, రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి. వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాకు రానున్న నేపథ్యంలో ఉద్యోగ మేళా, రుణ మేళా స్టాల్స్ ఏర్పాట్లపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నాహక సమావేశం నిర్వహించరు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో విద్యా, గృహ రుణాల మంజూరు తక్కువగా ఉండటంతో, వీటిని గణనీయంగా పెంచేలా బ్యాంకర్లు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రుణ పంపిణీలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు రుణాలను త్వరగా మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మార్చి 2న ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాకు రానుండగా, వనపర్తిలో ఉద్యోగ మేళా,రుణ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 1న ఉద్యోగ మేళా నిర్వహించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేళాకు జిల్లా నుండి ఎక్కువ మంది యువకులు హాజరయ్యేలా విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ, మండల స్థాయిలో సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.రుణ మేళా కోసం బ్యాంకర్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,రుణ మంజూరు లక్ష్యాలు,ఇప్పటి వరకు మంజూరైన ?200 కోట్ల రుణాల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు మంజూరైన రుణాలపై పూర్తి స్థాయి నివేదిక రూపొందించి,ఈ సాయంత్రం లోపు సమర్పించాలని సూచించారు. రుణ మేళా,ఉద్యోగ మేళా కోసం ప్రత్యేకంగా స్టాళ్లు ఏర్పాటు చేయనున్నామని, ముఖ్యమంత్రి వీటిని సందర్శించి లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను, ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పోటెన్షియల్ లింకిడ్ క్రెడిట్ ప్లాన్ బుక్ విడుదల చేశారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా మొత్తం రుణ సామర్థ్యం ?57,43,98.43 లక్షలుగా అంచనా వేయబడిందని తెలిపారు. వ్యవసాయం కోసం ?2,99,856.66 లక్షలు,దీర్ఘకాలిక పెట్టుబడులు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు ?1,94,657.34 లక్షలు రూపాయలు కేటాయించగా, ఎంఎస్ఎం ఈ రంగానికి ?6,06,000 లక్షల రూపాయల అంచనా వేశారని, ఇతర ప్రాధాన్యతా రంగాలకు ?19,284.43 లక్షలుగా

మిగతా 2లో

## కొనసాగుతున్న అభివృద్ధి పథకాలు

(మొదటిపేజీ తరువాయి)



ఉంటూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు. 14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు. మార్చి 2 తేదీ నాడు రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలు చేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ.1 కోటితో, శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్, జూనియర్ కళశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఆయన ఇక్కడి ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదవుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి రాజేంద్రప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకులు రాజకీయం చేయడం తగదు

(మొదటిపేజీ తరువాయి)

ఎస్ఎల్బీసీకి ఈనాడు ఈ దుస్థితి వచ్చిందని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి వి. హనుమంతరావు మరియు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎస్ఎల్బిసి వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం యొక్క పూర్తి అసమర్థత నిర్లక్ష్యం వల్లనే ఎస్ఎల్బీసీ ఈరోజు పరిస్థితి వచ్చిందని ఎస్ ఎల్ బిసి ప్రమాద సంఘటన వద్ద ఆందోళన చేస్తూ ప్రమాద దాన్ని రాజకీయం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సిగ్గుచేటని, దురదృష్టకరమైన సంఘటన సమయంలో చాలా దుర్మార్గ మాట్లాడుతున్నారు. ఎస్ఎల్బిసి టన్నెల్లో వాటర్ సిపేజ్ సమస్య ఉందని గత ఐదు సంవత్సరాల కింద గుర్తించిన ప్రభుత్వం పనులు చేయకుండా పక్కకు పెట్టిందని త్వరలోనే సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షిస్తాం అని అన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

రుణ సామర్థ్యాన్ని నిర్ణయించారని తెలిపారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఎల్ డి ఎం అయ్యపురెడ్డి,నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, జి.యం ఇండస్ట్రీస్ రామలింగేశ్వర్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, చేనేత సహాయ సంచాలకులు గోవిందయ్యా, మత్స్య శాఖ అధికారి షకీలా భాను, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కోఆప్షన్ మహమూద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు మహమూద్ గత వారం రోజుల కిందట గుండె నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో స్టంట్ వేయించుకున్నా మహిమూద్ ను గురువారం దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జై మధుసూదన్ రెడ్డి ఆయన నివాస గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయం అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట యస్,అర్ శ్యాంసన్, ఎండి, గౌస్, కొండ గోకరి, ప్రవీణ్, పొర్ల,వెంకటేష్, చాకలి చంద్రశేఖర్, ఎండి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# సీఎం బహిరంగ సభ ఏర్పాట్లపై అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

### - అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మార్చి, 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లపై గురువారం ఐ.డి. ఓ .సి సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని, పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రారంభోత్సవాలకు శిలా ఫలకాల ఏర్పాటు, బహిరంగ సభకు కావలసిన ఏర్పాట్లను చర్చించారు.బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీరు బాధ్యతలను మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు. మండలాల వారీగా బస్సులు కేటాయించడం జరిగిందని సభకు వచ్చే వారికి భోజనం, మంచినీరు, మజ్జిగ వంటి కనీస సౌకర్యాలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి సంచిత్ గంగ్వార్, యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. డిఆర్డీఓ ఉమాదేవి, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డు సేవలు కీలకం.. బయోమెట్రిక్ నవీకరించాలి : జిల్లా అదనపు కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆధార్ కార్డు అన్ని సేవలకు కీలకమైనదిగా మారిందని, ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండి, తమ వివరాలు, బయోమెట్రిక్‌ను నవీకరించుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లోయుఐడిఏఐ అసిస్టెంట్ మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు వెబ్ ఎక్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు,పౌర సేవలు పొందాలంటే ఆధార్ అప్ డేట్ తప్పనిసరి అని అన్నారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని పేర్కొన్నారు. పుట్టిన శిశువు మొదలుకుని ఐదేళ్ల లోపు చిన్నారులందరికి తప్పనిసరిగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. 5 నుంచి 15 సంవత్సరాలలోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని సూచించారు. ఆధార్ కార్డులో చిన్న మార్పులకు నివాస ధృవపత్రం సరిపోతుందని, అయితే జన్మతేదీ సవరణకు తప్పనిసరిగా జన్మ ధృవపత్రం అవసరం అని స్పష్టం చేశారు. జన్మ ధృవపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్లు మరియు ఆర్డీవోకు ఆదేశించారు. విద్యార్థులు అపార్ కార్డు కోసం నమోదు చేసుకునే ముందు, వారి ఆధార్ వివరాలు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్ ను అప్ డేట్ చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో జేఈఈ,నీట్ వంటి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవని సూచించారు. ఆధార్ నమోదు, అప్‌డేట్ కోసం మెగా క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ నవీకరణ ప్రక్రియకు సంబంధించి ఆధార్ సేవా కేంద్రాలకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ డిస్ట్రిక్ మేనేజర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, యు ఐ డి ఏ ఐ అసిస్టెంట్ మేనేజర్ సత్యకళ, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఈడియం విజయ్ పాల్గొన్నారు.

# వెటర్నరీ అంబులెన్స్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఈఎంఆర్ఐ అధికారి- భాగేష్ మిశ్రా



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండలంలో జీవీకే ఈఎంఆర్ఐ 1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ లు జిల్లాకు సంబంధించిన నారాయణపేట మక్తల్ అంబులెన్స్ లను స్టేట్ 1962 ప్రాజెక్టు హెడ్ డాక్టర్ బాగేష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేసి.ఈ సందర్భంగా అంబులెన్స్ లోని వివిధ పరికరాలు,వాటి పని తీరు అదే విధంగా మందులు, రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాల్ వచ్చిన వెంటనే 1962 సిబ్బంది తక్షణమే స్పందించి సేవలు అందించాలని. జిల్లాలో ప్రతి అంబులెన్స్ 10 ట్రిప్పులు అదే విధంగా 20 పైన జంతువులకి వైద్య సేవ చేస్తున్నట్టు పేర్కొన్నారు జిల్లా ప్రజలకు మీ పశువులకు వైద్య సహాయం కోసం 1962 సమాచారం అందించినచో ,మా మొబైల్ వెటర్నరీ1962 అంబులెన్స్ సిబ్బంది,మీ దగ్గరికి వచ్చి, మీ మీ పశువులకు తగిన మందులు శాస్త్ర చికిత్సలు చేస్తారని, ప్రజలు అందరూ కూడా వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ రవి,ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్,డాక్టర్ వైష్ణవి ,మురళీ, పరావేట్ చంద్ర శేఖర్ , హెల్పేర్ వెంకట్ నారాయణ,శివ,కెప్టెన్ అశోక్,మహబూబ్ పాల్గొన్నారు.

# వాసవి మాత ఆలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం పల్లకి సేవ రథోత్సవం అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు, పెళ్ళికూతురుగా పార్వతి దేవి వారి తల్లిదండ్రులు దొంత అశోక్ హేమలత దంపతులు, పెళ్లికొడుకుగా శివుడు వారి తల్లిదండ్రులు గా ఆళ్లగడ్డ శ్రీనివాస్ వేదవతి దంపతుల చేతుల మీద అర్చకులు ప్రాణేష్ జోషి ఇరువురితో పెళ్లి చేయించడం జరిగింది, శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను అర్చకులు గురాచారి అద్భుతంగా పట్టు వస్త్రాలతో అలంకరించారు, రాత్రి 12:30కు లింగోద్భావం శివ లింగానికి చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రైవేట్ గా మొత్తం 11561 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇంటర్ పరీక్షల కోసం 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 14,తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో ఒకటి,తెలంగాణ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో 2, ఉన్నత పాఠశాలల్లో 6,ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రం చుట్టూ జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే మార్చి 5 నుండి 25 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని,సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాలలో తాగునీరు,లైటింగ్, ఫర్నిచర్,ఫ్యాన్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నగర,పట్టణ ప్రాంతాలలో,మండలం లలో పారిశుధ్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు . ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ ఫోన్ లు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,అదనపు ఎస్.పి.రాములు,అర్.డి. ఓ నవీన్,నగర కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిణి కౌసర్ జహాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, ఆర్టీసీ, సమాచారం, పోస్టల్,, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రతి చిన్నారికి సంపూర్ణ టీకాకరణే మన లక్ష్యం

### - జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా రవి కుమార్ నాయక్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రతి చిన్నారికి సంపూర్ణ వ్యాధి నిరోధక టీకా కరణ చేయడం తప్పనిసరని, నవజాత శిశువులకు పుట్టిన 24 గంటలలోపే బీసీజీ, పోలియో హెపటైటిస్ బి వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరి వేయాలని అన్నారు. గురువారం నాడు నాగర్‌కర్నూల్ జిల్లా ఇమునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్ మన్ననూరు మండలంలోని వట్వర్లపల్లి గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను,దోమల పెంట మరియు ఈగల పెంట ఆరోగ్య ఉపకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దోమల పెంట మరియు ఈగల పెంట అరోగ్య ఉప కేంద్రలలో టీకా కరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు, ప్రతి చిన్నారికి సంపూర్ణ టీకాకరణే మన లక్ష్యంగా పనిచేయాలని, చిన్నారుల డ్యూ లిస్ట్ ప్రకారం టీకా కరణ చేసిన గర్భవతుల మరియు చిన్నారుల వివరాలను యు-విన్ పోర్టల్‌లో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హాజరు పట్టికను, మందుల నిల్వలను, వ్యాక్సిన్ నిల్వలను, ఒపి సేవల రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణా సిబ్బంది యాదగిరి, అబ్దుల్ సలీం, ఎమ్.ఎల్.ఎచ్.పి.లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దేపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపీడీవో జయరాం నాయక్,డిప్యూటీ ఇఇ నరసింహులు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని,ఇంటి నిర్మాణం పనులలో ఎలాంటి అవకతవకలు లేకుండా,పారదర్శకంగా జరగాలని,ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహాయంతో ప్రత్యేక యాప్ ను తయారు చేయడం జరిగిందని,మూడు దఫాలుగా ఇంటి నిర్మాణ పనులకు సంబంధించిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యాప్ అనుమతిస్తేనే, ఇంటి నిర్మాణ బిల్లులు విడుదలవుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపల్లె వెంకటేష్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి,లబ్ధిదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ అజాద్ ఉద్యమ స్ఫూర్తి ఎందరికో ఆదర్శం

### - ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ప్రాణాలకు తెగించి పోరాడిన చంద్రశేఖర్ అజాద్ ఉద్యమ స్ఫూర్తి ఎందరికో ఆదర్శమని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కొనియాడారు. గురువారం చంద్రశేఖర్ అజాద్ వర్ధంతి సందర్భంగా నివాసంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలకు లెక్క చేయకుండా ఆజాద్ పోరాడి, ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కట్టా సురేష్ గుప్తా, మండలాధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, కావలి తాయప్ప, కావలి రాజేందర్, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్, రంజిత్ రెడ్డి, శంషుద్దీన్ , వాకిటి హన్మంతు, నగేశ్, కుర్మయ్య గౌడ్, చెన్నయ్య గౌడ్, కేశవ రెడ్డి, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, వాకిటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న నిర్వహించ తలపెట్టిన యుద్ధ భేరి పోస్టర్ ఆవిష్కరణ

### - తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్

### - మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి

### - అచ్చంపేట ఆర్డీవో కార్యాలయ నాయబ్ తహశీల్దార్ నజీర్



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ అచ్చంపేట ఆర్డీవో కార్యాలయ నాయబ్ తాసిల్దార్ నజీర్ చేతుల మీదుగా మార్చి 2న నిర్వహించ తలపెట్టిన యుద్ధ భేరి కార్యక్రమ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి. గోపాల్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉద్యోగులను గందరగోళానికి గురిచేసి అయోమయంలో పడవేసి నూతన పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చినటువంటి గత కేంద్ర ప్రభుత్వం మళ్లీ నేడు యూనిఫైడ్ పెన్షన్ స్కీం అంటూ ఉద్యోగులను మరోసారి అయోమయానికి గురి చేయడమే తప్ప మరోటి కాదన్నారు. ఉద్యోగ లోకం మొత్తం ముక్తకంఠంతో పాత పెన్షన్ విధానానికే సై అంటున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 30-35 సంవత్సరాల పాటు నిర్విరామంగా, అంకితభావంతో ఉద్యోగ నిర్వర్తన చేసే ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ లేకపోవడం శోచనీయం అన్నారు అంతేకాకుండా షేర్ మార్కెట్ల యొక్క లాభనష్టాలపై ఉద్యోగి జీవితం ఆధారపడి ఉండడం అనేటటువంటిది దుర్మార్గం అని అన్నారు పోస్టర్ ఆవిష్కరణ అనంతరం నజీర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలన్నారు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రమేష్,అంజి నరేష్, కుమార్ ,గంగాధర్, రవి, వంశీ, అంజనమ్మ, జానకి, స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్‌కు ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ఛాంబర్ లో గురువారం అధికారులతో సమావేశమై, రంజాన్, సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ డి.ఈ. కి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్లను సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు పోతామని తెలిపారు. పోలీస్,విద్యుత్ డిఎంహెచ్వో ఆర్డీవో సివిల్ సప్లై మున్సిపల్ కమీషనర్లు తదితర శాఖలు వారు సమిష్టి కృషి చేయాలన్నారు. ఆర్డీవో మాట్లాడుతూ రెవిన్యూ సంబందించిన అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. మున్సిపల్ కమీషనర్లు రంజాన్ పండుగ రోజు శ్యామ్యానాలు తాగునీరు తదితర ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ రంజాన్ హెూలీ,ఉగాది పండుగలకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. రంజాన్ పండుగ రోజు ఈద్గాలో దాదాపు పదివేల మంది ప్రార్థనలో హాజరు అవు తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం, డి.ఎస్.పి. లింగయ్య ఆర్.డి.ఓ. రాంచందర్,మైనారిటీ అధికారి ఎం. ఎ. రషీద్,డిఆర్డిఓ మొఘలాప్ప, విద్యుత్ శాఖ డి.ఈ. జితేందర్ నాథ్,మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు అమీరుద్దీన్ అడ్వకేట్ అబ్దుల్ ఖాదర్,రఫీక్ చంద్, మొహమ్మద్ తాకి తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన





**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** సమాజంలో రోజురోజుకు తగ్గిపోతున్న బాలికల శాతాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిని పటిష్ఠంగా అమలు చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వనపర్తి డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనమంలో బేటి బచావో- బేటి పడావో పథకం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని ఆశా వర్కర్స్ ,ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్ కు మహిళ శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రంజిల్లాలోని అంగన్వాడి సూపర్వైజర్స్, ఆశా కార్యకర్తలకు అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారి ఆధ్వర్యంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బాలికల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని దానిని పెంచే విధంగా ప్రతి ఒక్కరూ అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు. అదే విధంగా జిల్లాలో కూడా 1000 మంది బాలులకు 888 మంది మాత్రమే బాలికల శాతం నమోదైనట్లు ఆయన పేర్కొ న్నారు. ఈనిష్పత్తి ఇదే విధంగా కొనసాగినట్లయితే భవిష్యత్లో బాలికల సంఖ్య పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొంత మంది ఆర్ ఎంపి వైద్యులు, స్కానింగ్ సెంటర్లు గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్లని నిర్ధారించడంతో తల్లిదండ్రులు భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం 1994లో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం ( పిసి పి ఎన్ డిటి యాక్ట్ 94) తీసుకొచ్చిందన్నారు. దీనిని పటిష్ఠంగా అమలు చేయడంలో వైద్యులు, పోలీసులు, న్యాయవాదుల పాత్ర కీలకమైనది పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ ఎంపి వైద్యులపై, స్కానింగ్ సెంటర్లపై సరైన నిఘా లేకపో వడం వల్లే విచ్చలవిడిగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ బాలికల నిష్పత్తి పడిపోవడానికి కారణం అయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరమాల మాట్లాడుతూ లింగ నిర్ధారణ వల్ల కలిగే సామాజిక ఆర్థిక ఆరోగ్యపరమైన నష్టాల గురించి చెబుతూ, అనేకసార్లు గర్భం ధరించడం, అబార్షన్ చేయించుకోవడం వల్ల స్త్రీ ఆరోగ్యం నష్టపోతుంది. సమాజంలో స్త్రీల జనాభ తగ్గడం లైంగిక సంబంధ నేరాల పెరుగుదలకు స్త్రీలపై హింస పెరుగుదలకు కారణం అవుతుంది. గర్భం కొనసాగించడం తల్లి శారీరకలేదా మానసిక ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే అవకాశం ఉంటుంది. అబార్షన్ అనేది ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రభుత్వ అనుమతించిన ఆసుపత్రిలో లేదా క్లినిక్కో మాత్రమే అబార్షన్ చేయవచ్చు. అర్హత ఉన్న డాక్టర్ మాత్రమే అబార్షన్ చేయవచ్చు .మంత్రసానులో, నర్సులు ,నకిలీ డాక్టర్లు, అబార్షన్ చేయడం నేరంమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం, భరోసా, డి సి పియు, వారి సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి,కె.సుధారాణి, షీ టీమ్ ఎస్సై, అంజద్, సూపర్డెంట్ అరుంధతి, సిడిపిఓస్, లక్ష్మమ్మ, బాలేశ్వరి, హజీరా, డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరిమళ, సిహెచ్ఓ, జ్యోతి, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, భాస్కర్, జెండర్ స్పెషలిస్ట్, శ్రీ వాణి, సలోమి, డిసిపిఓ రాంబాబు,భరోసా సెంటర్ కోఆర్డినేటర్, శిరీష, షీ టీం, సిబ్బంది, శ్రీనివాస్, భరోసా సిబ్బంది,జిల్లా అంగన్వాడి సూపర్వైజర్, ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచిన కౌటిళ్యా సైన్స్ రచనలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** తన రచనల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ అంశాల బోధనపై పఠనాసక్తిని పెంపొందించిన రచయిత డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ డాక్టర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ డాక్టర్ యా దగిరిలు కొనియాడారు. హైదారాబాద్‌లోని ఉన్నత విద్యాశాఖ కమిషనరేట్‌లో గురువారం సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాను శాలువాతో సన్మానించి అభినందించి మాట్లాడారు. బయో కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉంటూనే పరిశోధనల పట్ల అభిరుచితో సైన్స్ డాట్ కమ్, సైన్స్ నేచర్, సైన్స్ వంటి పుస్తకాలను రచించి విద్యార్థుల్లో సైన్స్ బోధన పట్ల, సైన్స్ పరిశోధనల పట్ల అభిరుచిని కల్గించాడని అన్నారు. ప్రతాప్ కౌటిళ్యా రాసిన పుస్తకాలు సైన్స్ను సృ జనాత్మ కంగా బోధిస్తే వినూత్నమైన ఆవిష్కరణల దిశగా ఆలోచనలు విద్యార్థుల్లో రేకేతిస్తున్నాయన్నారు. సైన్స్లో మరిన్ని పుస్తకాలు రచించి రాబోయ్యే భవిష్యతు తరాల వారికి నూతన ఆవిష్కరణ చేసేలా ఉపయోగపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొల్లూరు మల్లన్న స్వామి ఆలయ కమిటీ ఎన్నిక



**నవాబుపేట్ మేజర్‌మేజర్:** మహాశివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా కొల్లూరు గ్రామశివారులో గల మల్లన్నస్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షులుగా పాల్కొండ వెంకటేష్‌ను, కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతన కమిటీ అధ్యక్షునికి,కమిటీ సభ్యులకు గ్రామ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.తదనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన భక్తులకు మల్లన్న గుట్ట ఆలయ నూతన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజామైనోద్దీన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కృష్ణయ్య,కృష్ణయ్య గౌడ్, జహంగీర్, నరసింహ ముదిరాజ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సేవ్యనాయక్, మల్లయ్యయాదవ్, లైట్ల రమేష్, చెన్నయ్య, ఎరుకలి యాదయ్య, రమేష్, రాము, ప్రసాద్, లింగం, యువకులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మార్చి 1న సిర్సనగండ్ల దేవాలయంలో బ్రహ్మోత్సవాలకు వేలం పాట

### - ఆలయ చైర్మన్ దేరం రామశర్మ



చారకొండ, మేజర్‌న్యూస్: మండలపరిధిలోని సిర్సనగండ్ల గ్రామపంచాయతీలోని అయోధ్యనగర్ (గుట్ట) లో అపర భద్రాద్రిగా కొలువు దీరిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో 2025 ఏప్రిల్లో జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయాలు, కొబ్బరి ముక్కలు, తలనీలాలలు, లడ్డు, పులిహోర ప్రసాదములకు మార్చి 1న స్వామి వారి కల్యాణ మండపంలో మధ్యాహ్నం 2 గంటలకు దేవాదాయ, ధర్మదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేరం రామ శర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనేవారు కొబ్బరికాయాలకు రూ.5 లక్షలు, తల నీలాలకు రూ. లక్ష, కొబ్బరి ముక్కలకు రూ.50వేలు, లడ్డు, పులిహోర ప్రసాదములకు రూ.2 లక్షలు చొప్పున డిపాజిట్ చెల్లించిన తరువాతనే వేలం పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు తమ చిరునామ, ఆధార్ కార్డు తెచ్చుకోవాలని అన్నారు. వేలం పాట పూర్తి కాగానే 75 శాతం డబ్బులు చెల్లించాలని మిగత డబ్బులు రెండు రోజుల్లో చెల్లించాలని అన్నారు. అసక్తిగలవారు వేలం పాటలో పాల్గొనాలని వారు తెలిపారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల పరిధిలోని మన్సూర్ పల్లి తండాలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపిటిసి సునీత చిన్య నాయక్ దంపతులతో పాటు, గ్రామస్తులు సామూహిక హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. రవి, దేవేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సునీత, చిన్య నాయక్,రాజు,గాంగ్య నాయక్, నరేందర్, రవి, దేవేందర్, గోగ్య నాయక్, గోన్య నాయక్, పూజారి వెంకటరమణ పాల్గొన్నారు.

## బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాలను విజయవంతం చేద్దాం

### - జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించనున్న జిల్లా బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో బీసీ కుల సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ కోరారు. మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో గురువారం బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్యక్ష డు జిల్లా అధ్యక్షుడు అరవిందాచారితో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని రాజకీయంగా, సామాజికంగా బీసీలు చైతన్యం కావాలని అన్నారు. అవకాశాలు ఉన్న అవగాహన లేకపోవడంతో ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోని బీసీ కులాల ప్రజలు దుర్భరమైన జీవనం సాగిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ అవకాశాల్లో, రాజకీయంగా చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తే బీసీ కులాలకు న్యాయమైన వాటా దక్కుతుందన్నారు. తక్కువ జనాభా ఉన్న అగ్రవర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్ అమలు చేయడంతో అదిక శాతం ఉన్న బీసీ కులాలకు రిజర్వేషన్ ప్రక్రియలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల అమలులో, చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడంతో జనాభా ఆధారంగా చేపటకపోతే బీసీ కులాలంతా ఐకమత్యంతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే బీసీ కులాల రౌండ్ టేబ ల్ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిదిగా హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి అధిక సంఖ్య బీసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు ఆయన వెంట బీసీ నాయకులు జి.శివ, వేముల సత్యం. మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, కంపిండ్ల పెంటయ్య, అనేమోని శ్రీశైలం, యాదయ్య, సిద్ధుల శివ తదితరులు ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ భీమలింగేశ్వరాలయం లో అన్నదానం కార్యక్రమానికి హాజరైన నాయకులు





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని 16 వ వార్డ్ లో శ్రీ శ్రీ శ్రీ భీమలింగేశ్వరాలయం స్వామి దేవాలయం లో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి గౌని మోహన్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ పరమశివుడి ఆశీస్సులను పొందడం జరిగింది. అదే విధంగా మహాశివరాత్రి సందర్భంగా టి. లక్ష్మన్న ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి జములమ్మ ఆలయ చెర్మెన్ వెంకట్రాములు,మాజీ కౌన్సిలర్ లు మురళి, టి. శీను,గంట రమేష్, నెమలి కంటి రామాంజనేయులు, సంఘాల నరసింహులు. ప్రారంభించి భక్తులకు వడ్డించడం జరిగింది. అనంతరం గద్వాల జిల్లా కేంద్రంలో 27వ వార్డ్ లో రజక సంఘం కమ్యూనిటీ హాల్ లో భీమలింగేశ్వర రాజరాజేశ్వరి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రజక ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చెర్మెన్ గడ్డం కృష్ణారెడ్డి,గౌని మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు మురళి, టి.శీను ప్రారంభించి భక్తులకు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు మహేశ్వర్ రెడ్డి, నవీన్ రెడ్డి,వంట భాస్కర్, గంట రమేష్, నర్సింహులు, దౌలన్న, గువ్వల గోపాల్ , పవన్ యాదవ్, పూడూరు చిన్నయ్య, ప్రదీప్, నాయకులు కార్యకర్తలు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక కంటి దృష్టి పరీక్షలు : జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే రవికుమార్ నాయ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ పాఠశాలలలో చదువుచున్న దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక కంటి పరీక్ష శిబిరాన్ని అచ్చంపేట ఏరియా ఆసుపత్రి లో ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి ప్రత్యేక పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి నిపుణులు డాక్టర్ జి.విజయపాల్ కంటి బృందాల ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (పాఠశాల ఆరోగ్య కార్యక్రమం)లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల మరియు కళాశాలలలో చదువుచున్న 50,780 విద్యార్థులకు రెండు విడతలుగా కంటి పరీక్షించి నిర్వహించగా 1,893 మంది విద్యార్థిని విద్యార్థులకు దృష్టి లోపాలు ఉన్నట్టు గుర్తించారు.ఈ1,893 మంది విద్యార్థులను ఈనెల 17 నుండి నుంచి 5 మార్చ్ వరకు అచ్చంపేట,నాగర్ కర్నూలు ప్రభుత్వాసుపత్రులలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించి నేత్ర వైద్య నిపుణులచే మరల కంటి పరీక్షలు నిర్వహిస్తారాని తెలిపారు.అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో అచ్చంపేట డివిజన్ మరియు కల్వకుర్తి డివిజన్లలో చదువుతున్న ప్రభుత్వ జిల్లా పరిషత్ మరియు కస్తూరిబా గాంధీ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక ఆరోగ్య కంటి పరీక్షలు 705 మంది విద్యార్థులకు నిర్వహించినట్లు తెలిపారు. దృష్టిలోపాలు ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు త్వరలో ఉచిత కంటి అద్దాలను ప్రభుత్వం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తలమిక్ వైద్య నిపుణులు డాక్టర్ విజయపాల్,ఆప్తాలమిక్ ఆఫీసర్స్ బావాండ్ల వెంకటేష్, గణేష్ , డిస్ట్రిక్ట్ వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్,ఫార్మసిస్ట్ సాయిరాం,భగవత్,హెల్త్ అసిస్టెంట్ యాదగిరి, ఆర్ బి ఎస్ కే వైద్యులు,ఆరోగ్య కార్యకర్తలు,పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితునికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష : ఎస్పి యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కోర్టులో పోక్సో కేసులో నిందితుడుగా ఉన్న నరేష్ అనే వ్యక్తిపై నేరము రుజు నైనందున నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ గురువారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయల జరిమానా విధించడంజరిగిందని,బాధితురాలికి పరిహారంగా ఐదు లక్షల రూపాయలు ఇవ్వ వలసిందిగా తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం ఐపీఎస్ తెలిపారు.కేసు వివరాలను వెల్లడిస్తూ దామరగిద్ద మండలానికి చెందిన మైనర్ బాలికను బండగొండకు చెందిన ఆటో డ్రైవర్ నరేష్ దామరగిద్ద మండలం, పిడెంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి ముందే పెళ్లి అయ్యిం దని అయినా ఇంటర్ చదువు తున్న నా పెద్ద కూతురుతో నిన్ను ప్రేమిస్తున్నానని, వెంట పడి వేధిస్తుంటే నా కూతురు నాతో తెలుపగా మా కుటుం బ సభ్యులందరము అతని మా కూతురు జోలికి రావద్దని పలుమార్లు చెప్పి, నా కూతు ర్ని నారాయణపేట లోని నా చెల్లెలు దగ్గర ఉంచడం జరిగిందనీ, అతను 19మార్చి2021 రోజు మధ్యాహ్నం సమయంలో నా కూతురికి మాయమాటలు చెప్పి ఎత్తుకెళ్లి ముంబయిలో శారీరకంగా అనుభవించిన నరేష్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని 30 మార్చి.2021 నాడు నారాయణపేట పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్సై చంద్రమోహన్ కు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని ఎస్పి తెలిపారు. కేసు నమోదు చేయడం జరిగిందనీ అన్నారు. అప్పటి సిఐ శ్రీకాంత్ రెడ్డి కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జీషీట్ నమోదు చేయడం జరిగిందనీ ప్రస్తుత సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏ ఎస్సై కృష్ణయ్య గౌడ్, కోర్టు పిసి విజయ్ కుమార్, హోమ్ గార్డ్ మీర్జాబేగ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించి నేరస్తునిపై నేరము నిరుపనైనందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయల జరిమానా , బాధితురాలికి ఐదు లక్షల రూపాయల పరిహారం ఇవ్వవలసిందిగా తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా మహిళల ను, అమ్మాయిలను వేధిం చిన, హింసించిన చట్ట ప్రకా రం శిక్షించబడతారని హెచ్చరించారు.

## కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో నేడు రథోత్సవం

### - ఆలయ చైర్మన్ నారోజు పార్థసారథిచారి



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం తెల్లవారు జామున రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఆలయ చైర్మన్ నారోజు పార్థసారథిచారి తెలిపారు. గురువారం ఆలయంలో దుర్గమాత అమ్మ వారికి కుంకుమార్చనలు, అబిషేకాలు, తీర్థప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అవ మ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు నారోజు రవిచారి, మట్ట వెంకటయ్యగౌడ్, శేరుపల్లి లక్ష్మీనారాయణ, ఏమిరెడ్డి అంకిరెడ్డి ,జెల్ల బాల్ నారి గౌడ్, ఆంజనేయులు గౌడ్, రామస్వామి గౌడ్, ఏలే రాము, యాదయ్యగౌడ్, బాలచ్చి, జనార్ధన్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమానికి ఉచిత బియ్యం పంపిణీ




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఫిస్ట్ ఫుల్ ఆఫ్ రైస్ అనే బెస్ట్ ప్రాక్టీస్ లో భాగంగా అనాధాశ్రమానికి బియ్యం, పండ్ల పంపిణీ స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ వృక్ష శాస్త్ర విభాగం గురువారం బెస్ట్ ప్రాక్టీస్‌లో భాగంగా ఏనుగొండలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నడపబడుతున్న సన్నిధి అనాధాశ్రమంలో అనాధ పిల్లలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల వైస్ ప్రిన్సిపాల్, వృక్ష శాస్త్ర విభాగాధిపతి అయిన అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ వృక్ష శాస్త్ర విభాగం బెస్ట్‌ప్రాక్టీస్‌లో భాగంగా “ఫిస్ట్ ఫుల్ ఆఫ్ రైస్” అనే నినాదంతో బియ్యం సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా ఎన్టీఆర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సేకరించిన బియ్యాన్ని , పండ్లను ఉచితంగా అనాధాశ్రమంలోని అనాథ పిల్లలకు పంపిణీ చేశారు వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్. కే. సుధీర్, డాక్టర్. ఐ. శ్రీ వాణి , డాక్టర్.కే. శ్వేతా రాణి,డాక్టర్. ఎస్ .త్రివేణి మరియు సు కీర్తి పాల్గొన్నారు.

## జూపల్లిలో విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని జూపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలో 6,7వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి బాస్కర్ రావు, జూపల్లి మాజీ సర్పంచ్ ఎస్ కె. బాలెమియా సహకారంతో గాంధీజీ యువజన సంఘం అధ్యక్షుడు పరంజ్యోతి క్రీడా దుస్తులు అందజేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ బాలెమియా మాట్లాడుతూ త్వరలోనే విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సేవా కార్యక్రమాలు చేసేందుకు గాంధీజీ యువజన సంఘం ముందుంటుందని పరంజ్యోతి తెలిపారు. బాస్కర్ రావు, బాలెమియా, పరంజ్యోతిలకు ఎంఈవో ఝాన్సీరాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస భక్తులకు అన్నదాన కార్యక్రమం



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్ట ణ కేంద్రంలోని శ్రీ నగరే శ్వర స్వామి దేవాలయం లో శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాసంతో ఉన్న భక్తులకు గురు వారం అన్నదాన కార్యక్ర మం నగరేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహించారు, శివరాత్రి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాసంఉండి సాయంత్రం శివాలయం దర్శించుకున్న తర్వాత పళ్ళు, ఫలహారాలు తీసుకోవడం మన ఆనవాయితీ, రాత్రి 12:00 వరకు జాగరణ చేయడం, తదుపరి రోజు ఉపవాసం ఉన్న భక్తులు ఉదయం శివునికి పూజ చేసి అనంతరం అన్నం భుజించి ఉపవాస దీక్ష విడుస్తారు, అదే ఆనవాయితీగా గత 15 సంవత్సరాల నుండి శివరాత్రి మరుసటి రోజున ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహిస్తున్నారు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మొగల్ మడ్క బస్సు సర్వీస్ పాత పద్ధతి సమయాల్లో నడిపించాలి...!

### - అన్నాసాగర్ ప్రజలు డిపో మేనేజర్ కు వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన ప్రజలు గురువారం రోజు నారాయణపేట డిపో మేనేజర్ లావణ్య ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అన్నాసాగర్ గ్రామ ప్రజలు మాట్లాడుతూ గతంలో మొగల్ మడ్క బోర్డు గల బస్ సర్వీస్ రాత్రి మొగల్ మడ్క గ్రామం లో నైట్ హాల్ట్ ఉంది ఉదయం 5:30 గంటలకు అన్నాసాగర్ లోకుర్తి వయా ఆశన్ పల్లి క్యాతన్ పల్లి దామరగిద్ద నారాయణపేట బస్టాండుకు చేరుకొని తిరిగి ఇదే గ్రామాల మీదుగా గోకపస్ల బాద్ నుండి మద్దూరు చేరుకొని మళ్లీ యథావిధిగా ఇదే గ్రామాల పైన నారాయణపేట డిపోకు 11 గంటలకు చేరుకొనేది తర్వాత మళ్లీ మధ్యాహ్నం 3 గంటలకు నారాయణపేట డిపో నుండి యథావిధిగా మొదలై మద్దూర్ కి చేరుకొని మళ్లీ మద్దూరు నుండి నారాయణపేట డిపోకు సాయంత్రం 6 గంటలకు వచ్చి తిరిగి మొగల్ మడక గ్రామానికి రాత్రి 9 గంటలకు చేరుకొని అదే గ్రామంలో నైట్ హాల్ట్ అక్కడే ఉండి మళ్లీ యదవిధంగా ఉదయం 5:30 బస్సు సర్వీస్ ప్రారంభమయ్యేది ఈ విధంగా ప్రతిరోజు యథావిధిగా కొనసాగుతు విద్యార్థులకు ప్రయాణికులకు అన్ని విధాలుగా సమయానికి బస్సు అనుకూలమైన సౌకర్యాలతో కొనసాగుతున్న వేళలో ప్రస్తుతం బస్సు సమయంలో మార్పు చేయడం వల్ల దాదాపు 10 గ్రామాల ప్రజలకు పాఠశాల విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది కావున ఇట్టి విషయంపై బస్సు డిపో మేనేజర్ పునర్వాలోచన చేయాలని పాత పద్ధతి లోనే బస్సు సర్వీస్ కొనసాగించాలని కోరారు. అలాగే ఉలిగుండం, అన్నాసాగర్, మొగల మడ్క నర్సాపూర్ గ్రామాలలో దివ్యాంగుల రాయితీ బస్సు పాసులను కోస్గి డిపోకు చెందిన మద్దూర్ మొగల్ మడ్క గుడిమెట్కల్ బస్సు సర్వీస్ లో పిహెచ్ ఎస్ రాయితీ పాస్ లకు అనుమతి కల్పించాలని డిపో మేనేజర్ దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మోహన్ రాజ్, శ్రీధర్, శివశంకర్, అంజయ్య గౌడ్, గోవింద్ గౌడ్, నారాయణ గౌడ్, సురేందర్ గౌడ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్సీ కవిత పర్యటనను విజయవంతం చేయండి

### - తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడు దారమోని గణేష్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడు దారమోని గణేష్ పిలుపునిచ్చారు. గురువారం కల్వకుర్తిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గణేష్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 6 గంటలకు హైదరాబాద్ నందిని నగర్ లోని తమ నివాసం నుండి బయలుదేరి తుక్కుగూడ, కందుకూర్, ఆమనగల్, కల్వకుర్తి ,తాడూర్, నాగర్ కర్నూల్ మీదుగా సింగోటం దేవాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు, అనంతరం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్ లో బీసీ కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారని గణేష్ తెలిపారు, ఈ సమావేశానికి బిఆర్ఎస్ ముఖ్య నేతలు, బిసి సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు గణేష్ పేర్కొన్నారు, బిఆర్ఎస్, జాగృతి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు, ఈ సమావేశంలో యాదయ్య, శివ, విష్ణు తదితరులు ఉన్నారు.

## ప్రజలను ఇ,ఎం,ఐల పేరుతో వేదిస్తున్న ఫైవ్ స్టార్ ఫైనాన్స్‌ను జిల్లాలో మూసివేయాలి

### - మేనేజర్, ఏజెంట్ల వేధింపులకు తాళలేక నిరుపేద దళితుడు క్యాతురు నర్సింహులు ఆత్మహత్యయత్నం





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాలజిల్లా, అలంపూర్ మండలం, క్యాతూరు గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన నర్సింహా అనే వ్యక్తినీ ఫైవ్ స్టార్ ఫైనాన్స్ మేనేజర్లు, ఏజెంట్లు కలసి పలు రకాల తీవ్ర వేధింపులకు గురి చేయడం వలన పూర్తి మర్యాదలు పోవడంతో మనస్థాపానికి గురై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది 2 లక్షల వరకు కిస్తీలు కట్టుకుంటూ వస్తున్నా నెల ఆలస్యం అయ్యిందని తీవ్ర వేధింపులకు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ఏజెంట్లు, మేనేజర్ వేధించడంతో తీవ్ర మనస్థాపానికి నర్సింహులు గురైనాడు, మూడు నెలలు అయినా కిస్తీ కట్టకున్న నోటీసు పంపించాలి అయినా కూడా కట్టకపోతే కోర్టులో రికవరీ సూట్ వేసుకోవాలి కానీ అలా కాకుండా ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ఏజెంట్లు మేనేజర్ అధిక వడ్డీ వేస్తూ లోన్ తీసుకున్న వారి ఇండ్లకు వెళ్లి 5,6 మంది రౌడీలలా వచ్చి బెదిరించి అవమానిస్తున్నారనీ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువ అయ్యాయని లోన్ తీసుకున్న వారి ఇంటి దగ్గరికి వచ్చి మర్యాదలు పూర్తిగా తీస్తూ కస్టమర్లను వొళగారగా మాట్లాడుతూ వారిని హింసిస్తున్నారు వారి ఆత్మహత్యలకు కారకులు అవుతున్నారు, దళిత నిరుపేద కుటుంబానికి చెందిన నర్సింహులు ప్రణాపాయ స్థితిలో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు పదిరోజుకు అయితే కానీ ప్రాణాలు గ్యారెంటీ ఇవ్వాలెమని చెప్పారు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు, ఫైవ్ స్టార్ ఫైనాన్స్ అజెంట్లను, మేనేజర్ ను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలనీ కఠిన చర్యలు తీసుకోవాలని శాంతినగర్ ఎసై నాగ శేఖర్ రెడ్డి గారిని కలసి పిర్యాదుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏమార్పిస్ అల్లంపూర్ తాలూకా ఇంచార్జి జయరాజు,సీనియర్ నాయకులు మిట్టదొడ్డి ఇమనెల్, జిల్లా నాయకులు శ్రీను, నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజ్ కుమార్, వెంకటేష్, అంబేద్కర్ సంఘం అయిజ మండల నాయకులు పులికల్‌అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ మందిరం అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సరాఫ్ బజార్ బాలాజీ మందిర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి హామీ ఇచ్చారు గురువారం మహేశ్వరీ సంఘం ఆధ్వర్యంలో బాలాజీ మందిరం ప్రాంతంలో ఎలాంటి షాప్ లు నిర్మాణం చేయరాదనీ పట్టణం లో ప్రజలు ప్రతి రోజు దైవ దర్శనం కొరకు మరియు ఉత్సాహాలు జరిపేందు ఇబ్బంది కలుగుతుందని దేవాలయం అభివృద్ధి చేయాలని 200మంది మహేశ్వరీ సంఘం మహిళలు ఎమ్మెల్యేకువినతి పత్రం సమర్పించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు దేవాలయం ప్రాంగణంలో ఎవరు కూడా షాప్ లు నిర్మించరని దేవాలయంఅభివృద్ధి కి తనవంతుపూర్తి సహాయ సహకారం అందిస్తాని హామీ ఇచ్చారు ఈసందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ హరి నారాయణ్ బట్టడ్ దేవాలయం అభివృద్ధి కి 5లక్షల రూపాయలు తనవంతుగా ఆర్థిక సహాయం అందిస్తా నని అన్నారు ఈ కార్యక్రమంలో బాల్ కిషన్ లాహోటి బద్రి నారాయణ్ లాహోటి రాదా కిషన్ లాహోటి హరికిషన్ లాహోటి హరి నారాయణ్ బట్టడ్ శ్రీనివాస్ లాహోటి పవన్ దరక్ హనుమాన్ లాహోటి రాజు లాహోటి లక్ష్మి దరక్ గోదావరి లాహోటి సరిత బట్టడ్ పూజలాహోటి బబిత బట్టడ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విజ్జీ క్రికెట్ టోర్నీకి ఎంవీఎస్ విద్యార్థి డేవిడ్ ఎంపిక



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎమ్.వి.ఎస్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) మహబూబ్‌నగర్ ప్రధానాచార్యులు డా౹౹ కె. పద్మావతి గురువారం మాట్లాడుతూ, "కళాశాలలో చదువుతున్న డేవిడ్ క్రిపాల్ రాయ్ అనే విద్యార్థి మార్చి 10 వ తేదీ నుండి త్రిపుర లో జరిగే విజ్జీ క్రికెట్ ట్రోఫీకి సెలెక్ట్ అయ్యారని తెలిపారు.ఇంతకు ముందు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్ లో, చెన్నై లో జరిగినపుడు 6 వ స్థానం సాధించడం జరిగింది. ఇందులో బెస్ట్ ఆల్ రౌండర్ గా సెలెక్ట్ అయ్యారు. ఇందులో గెలుపొందిన తరువాత బి.సి.సి.ఐ విజ్జీ ట్రోఫీ ఆడటానికి సెలెక్ట్ చేయడం జరిగింది". కావున ఈ విద్యార్థి మార్చి 7 వ తేదీన త్రిపురకు వెళ్లడానికి కళాశాల సిబ్బంది స్టాఫ్ క్లబ్ తరపున 6,500/- ఆర్థిక సాయం, అదే విధంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా౹౹ కె. సత్యభాస్కర్ రెడ్డి గారు కూడా 6,500/- ఆర్థిక సాయం అందజేశారు. విజ్జీ క్రికెట్ ట్రోఫీ లో కూడా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని కళాశాల సిబ్బంది, బోధన, బోధనేతర సిబ్బంది డేవిడ్ క్రిపాల్ రాయ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపకులు విద్యార్థికి సన్మానం చేశారు. ఫిజికల్ డైరెక్టర్ డా౹౹ కె. సత్యభాస్కర్ రెడ్డి అభినందిస్తూ భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
## - ప్రిన్సిపల్ టి తిరుపతయ్య



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్ర లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు అడ్మిషన్ కొరకై జడ్పిహెచ్ఎస్ అయ్యవారిపల్లి, చైతన్య భారత హైస్కూల్ మిడ్జిల్ పాఠశాలలో కళాశాల తరఫున కరంజీ రావు, జనార్దన్ రెడ్డి, నవీన, సంధ్య లెక్చరర్స్ విద్యార్థి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మిడ్జిల్ అడ్మిషన్ పొందినట్లయితే ఉచిత పాఠ్యపుస్తకాలు ,ఉచిత అడ్మిషన్, ఉపకార వేతనాలు, అమ్మాయిలకు ఫ్రీ బస్సు సౌకర్యం మరియు ఎంపీసీ బైపీసీ విద్యార్థులకు ఎంసెట్ సిఇసి మరియు విద్యార్థిని విద్యార్థులకు డిసెట్‌లకు ఉచిత కోచింగ్ కళాశాలలో అడ్మిషన్ పొందిన నుండి ప్రత్యేక తరగతులతో విద్యార్థులకు నిర్వహించబడుతుందని తెలియజేయడం జరిగినది. ప్రభుత్వ జూనియర్ కళాశాల మిడ్జిల్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థి మొన్న వెలువడిన టిఎస్పిఎస్సి జూనియర్ లెక్చరర్స్ జువాలజీ విభాగంలో గాలిగోటి ఆంజనేయులు మిడ్జిల్ గ్రామ వాస్తవ్యులు సెలెక్ట్ అయిన%శీ%దున కళాశాలకు ఎంతో గర్వకారణం కావున పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థి విద్యార్థులు ఈ కళాశాలలో ఉచిత అడ్మిషన్ పొంది ఉన్నత స్థానాలకు ఎదగాలని కళాశాల ప్రధాన చార్యులు టి.తిరుపతయ్య పత్రికా ముఖంగా విద్యార్థి విద్యార్థులను, తల్లిదండ్రులను కోరారు.

## ఉల్లాసంగా రెట్టపట్ల పోటీలు :
## విజేతలకు 5 తోలాల వెండి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట పట్టణంలో మహా శివరాత్రి సందర్భంగా బారంభవి శివాలయం లో రేటపట్ల పోటీలు ఉల్లాసంగా జరిగాయి.జాగరణ రోజు రాత్రంతా వివిధ గ్రామాల నుంచి వచ్చిన రెట్ట పట్ల



క్రీడాకారులు పోటా పోటీగా పోటీల్లో పాల్గొన్నారు.వీక్షకులకి కనువిందు చేశారు.అయితే ఈ పోటీల్లో ముగ్గురిని ఓడించిన విజేతకు టెంకాయ వెండి ఉంగరం బహూకరించారు.అలాగే 5 మందిని ఓడించిన విజేతకు 5 తొలాల వెండికడియం బహూకరించారు. 5 తొలం వెండి కడియంను మున్సిపాలిటీ 14 వార్డు మాజీ కౌన్సిలర్ సిద్ది విశాలాక్షి వెంకట్ రాములు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్లను వైస్ చైర్మన్ కొనంగేరీ హన్మంతు,లక్ష్మీకాంత్, నూకల్ శ్రీనివాస్ రెడ్డి, కోణంగేరీ రాములు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల ఎమ్మెల్యే మీపార్టీ ఏది...?

**- మంత్రి జూపల్లి కృష్ణారావు సమాధానం చెప్పాలి? గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీ?**

**- బి.ఆర్.ఎస్ పార్టీ నుండి ఫిరాయింపుతో అనర్హత వేటు భయంతో గద్వాల ఎమ్మెల్యే "హైడ్రామా"...!**

**- ఎన్.హెచ్.పి.ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**




**గద్వాల మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఓటు వేసి గెలిపించిన ప్రజలను అభివృద్ధి పేరుతో అనేక రకాలుగా మోసం చేస్తున్నారని గద్వాల నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ ఫిరాయింపుతో హైడ్రామా చేస్తున్నారని మీరు ఏ పార్టీలో ఉన్నారో బహిరంగంగా మీడియా ముందు ప్రజలకు తెలియజేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల జిల్లా ప్రతిష్టను, రాష్ట్ర వ్యాప్తంగా భంగపరిచి, గంగపాలు చేసేలా స్థానిక ఎమ్మెల్యే హైడ్రామా రాజకీయాలు చేస్తున్నారని, సుప్రీంకోర్టులో బిఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు అనర్హత వేటు పడుతుందన్న భయంతోనే రాజకీయ డ్రామాలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరలేదని చెప్తూ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని, కావాలని దురుద్దేశంతో నా ఫోటోలను కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలో వేస్తున్నారని, ఈనెల 11వ తేదీన గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. మీరు నిజంగా బిఆర్ఎస్ పార్టీలో కనుక ఉంటే నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని మీడియా ముందు ఎందుకు మాట్లాడటం లేదని, నిజంగా మీరు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నట్లయితే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన "దీక్ష దివస్" కార్యక్రమానికి మరియు మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలకు ఎందుకు హాజరు కాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే హైడ్రామాలను గుర్తించాలని, జిల్లాలో బహుజన నాయకత్వం ఎదగనీయకుండా ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ద ఎత్తున కుట్ర పన్నుతున్నారని, గద్వాల ఎమ్మెల్యే నిజంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడో లేదో ప్రకటన ఇవ్వాలని తెలిపారు. ఈనెల 11వ తేదీన గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్లో స్వయంగా నా అనుమతి లేకుండా ఫ్లెక్సీలో నా ఫోటోలను వేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంతకం చేయకుండానే ఫిర్యాదు చేసిన ఘటన వెనుక అంతర్యమేమిటో అర్థం కావడం లేదని పార్టీలతో పాటు జిల్లా ప్రజలు కూడా ఇలాంటి వ్యక్తుల గురించి ఆలోచన చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరాడా లేదా బహిరంగంగా ప్రజలకు చెప్పాలని,ఒక జేబులో బీఆర్ఎస్ పార్టీ కండువా, మరొక జేబులో కాంగ్రెస్ కండువా పెట్టుకుని తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. అవకాశం వచ్చినప్పుడు రెండింటిలో ఏదైనా వాడుకోవచ్చని అన్నారు. గద్వాల స్థానిక ఎమ్మెల్యే మీ పార్టీలో చేరనట్లయితే మా కాంగ్రెస్ పార్టీలో చేరలేదని సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని, గద్వాల నియోజకవర్గంలో బంగ్లా బండ్ల లకువ్యతిరేకంగా పనిచేస్తున్నామని చెప్పినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక బీసీలకు టికెట్ ఇస్తే గెలుస్తారని తెలిసి, స్థానికేతరులకు టికెట్ ఇచ్చి బహుజన వాదాన్ని మంటగలిపిన నిజమైన ద్రోహి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే మీ పార్టీనుండి పోటీచేసిన నాయకత్వానికి ప్రధాన బాధ్యతలు అప్పజెప్పడానికి ఎందుకు చొరవ చూపడం లేదని అన్నారు. గద్వాల నియోజకవర్గంలో తన అనుమతి లేకుండా ఎవరు ఫ్లెక్సీలు వేశారో, వేసినా వ్యక్తులు ఎవరో ఏ పార్టీ వాళ్లు వేశారో, వాళ్లు నిజంగా కాంగ్రెస్ కార్యకర్తల కాదా అనే విషయాన్ని పూర్తి వివరాలు తెలియకుండా ఎమ్మెల్యే సంతకం లేకుండానే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి కోసం, పార్టీలో చేరానని గ్రామాల్లో ఉన్న ప్రజలను కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తూ, ఇంకో నాయకత్వాన్ని ఎదగనీయకుండా చేస్తూ సుప్రీంకోర్టులో వేసిన బిఆర్ఎస్ పార్టీ ఫిరాయింపుతో వేసిన కేసును ఎదురుకోలేక ఉప ఎన్నికలు వస్తే వాటిని ఎదుర్కోలేమనే భావనతో ఆడుతున్నటువంటి నాటకమే గద్వాల ఎమ్మెల్యే హై డ్రామా రాజకీయం తప్పా వేరే ఏమి కాదని తెలిపారు. దమ్ముంటే ఉప ఎన్నికలు ఎదుర్కోవడానికి సిద్ధపడాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు ఎంపీ మల్లు రవి గద్వాల ఎమ్మెల్యే మీ పార్టీ వ్యక్తి కానప్పుడు పదేపదే ఇంటికి వెళ్లి రావడం కారణమేమిటో ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ఎన్నికల భయంతోనే రాష్ట్రవ్యాప్తంగా ఆడుతున్న నాటకంలో భాగంగా ఈ ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, గద్వాల పట్టణ నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, మల్దకల్,గట్టు ధరూర్ మండల అధ్యక్షులు బి.విష్ణు, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, అడవి ఆంజనేయులు, మల్దకల్, నాయకులు మీసాల కృష్టన్న, కె.పి. రామకృష్ణ, వెంకటేష్, లక్ష్మన్న, సర్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం : జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు, ఐపీఎస్




**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లాలో మహిళలు, యువతులు మరియు బాలికల పై జరిగే లైంగిక వేదింపులకు అడ్డుకట్ట వేసేందుకు పని చేస్తున్న జోగులాంబ గద్వాల్ పోలీస్ షి టీమ్ జనవరి నెలకు గాను ఉత్తమ పనితీరును కనబరచి మల్టీ జోన్ -%××% జిల్లాలలో మొదటి స్థానం లో నిలిచిందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. పోలీస్ శాఖ మహిళల భద్రతకు తోలి ప్రాధాన్యతను ఇస్తూ వారికి వ్యతిరేకంగా జరిగే నేరాలపై తక్షణమే చర్యలు తీసుకోవడం తో పాటు మహిళలకు వారి హక్కులు, చట్టాల పై అవగహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వేసేందుకు షి టీమ్ బృందాల ద్వారా నిఘా వేసి నిందితులను పట్టుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా జిల్లా లో షి టీమ్ బృందం గత జనవరి నెలలో 14 ఫిర్యాదులు స్వీకరించి ఈవ్ టీజింగ్ కు పాల్పడిన 13 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని 1 ఎఫ్ ఐ ఆర్ కేసు ,13 పెట్టి కేసులు నమోదు చేపించి జిల్లా లో గుర్తించిన హాట్ స్పాట్స్‌ను తరచు సందర్శించడం ద్వారా మల్టీ జోన్ -%××% లోని 13 జిల్లాలలో జోగులాంబ గద్వాల్ పోలీస్ షిటీమ్ ఉత్తమ పనితీరును ప్రదర్శించి మొదటి స్థానం లో నిలవడం అభినందనీయం అని జిల్లా ఎస్పి అన్నారు. జిల్లా లో మహిళలు ఏలాంటి వేదింపులకు గురైన వెంటనే నిర్భయంగా పోలీస్ షీటీమ్‌ను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని, మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా లో ఎవరైనా వేధింపులకు గురైన షి టీమ్ ను నేరుగా సంప్రదించలేని వారు "8712670312" ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పి తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:

**- వి. రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి**




**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం లోని బాలుర మహాత్మ జ్యోతిబాపూలే వెల్ఫేర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ చర్చి వి రజిని ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో , విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. నేటి కాలంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు అర్జించాలనే మన అత్యాశను సైబర్ నేరగాళ్లు లాభాలుగా మార్చుకుంటున్నారు అత్యాశకు వెళ్లి అపరిచిత వెబ్సైట్లో లాగిన్ అయ్యి బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను పోగొట్టుకుంటున్నారు అని అన్నారు. కార్యక్రమము ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు అదేవిధంగా పిల్లలు మొబైల్ లో వీడియో గేమ్స్ ఆడుతూ గుర్తుతెలియని లింక్స్ ను క్లిక్ చేయరాదు అని అలా చేయడం వల్ల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకుంటారని తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు మరియు పరీక్షల సమయం కావడంతో ప్రతి ఒక్క విద్యార్థి కూడా క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలను పొందాలని కోరారు కార్యక్రమంలో డిప్యూటీ లార్డ్స్ ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేఘ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన బోడ అరుణ్ అనే యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం పరిధిలోగల నడింపల్లి గ్రామానికి చెందిన బోడ అరుణ్ అనే యువకుడు తన మిత్రునితో కలిసి మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్తున్న తరుణంలో దోమలపెంట సమీపంలో ఆర్టీసీ బస్సును ఓవర్టేక్ చేయబోగా ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి ఆర్టిసి బస్సు టైర్ల కింద పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నడింపల్లి గ్రామానికి వెళ్లి అరుణ్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ రామనాథం, విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండలంలోని రాచాల చెందిన ఆంజనేయులు కు వ్యవసాయ పొలంలో డ్రోన్ స్ప్రేయర్‌తో పిచికారి చేస్తుండగా ప్రమాదవశాత్తు డ్రోన్ ముఖానికి, చేతికి తగిలి గాయాలు కావడం తో గురువారం అడ్డాకుల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి పరామర్శిచి ఆర్థిక సాయం అందించారు .అదేవిధంగా బైక్ ప్రమాదం లో గాయపడిన చేగుంట ఆనందంను పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, అడ్డాకుల మండల బారాస సీనియర్ నాయకులు చక్రపాణి రెడ్డి, రాచాల బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గంగిరెడ్డి, మండల బీసీ అధ్యక్షులు రాజా గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, యూత్ కమిటీ అధ్యక్షులు చెన్నకేశవులు, రాము, కొండన్న తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి రాఘవరెడ్డి మృతి గ్రామానికి తీరని లోటు



**బిజినాపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని ఖానాపూర్ గ్రామానికి 24 సంవత్సరాల పాటు సర్పంచిగా సేవలందించిన కుప్పిరెడ్డి రాఘవరెడ్డి (86) తీవ్ర అనారోగ్యంతో గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు సింహా రెడ్డి, భరత్ రెడ్డిలు తెలిపారు. గ్రామ సర్పంచిగా గ్రామాభివృద్ధికి ఏనలేని కృషిచేసిన రాఘవరెడ్డి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందడం గ్రామానికి తీరని లోటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన లేని లోటుని ఎవరు పూడ్చలేరని, రాబోయే గ్రామ ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో గ్రామ మాజీ సర్పంచులు రుక్మారెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుపతయ్య, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు రఘుమారెడ్డి, సురేందర్ బాబు, మాజీ ఉపసర్పంచ్ వెంకట రాములు, గ్రామస్తులు హనుమంత్ రెడ్డి, మిద్దె యాదయ్య, బాలస్వామి, వెంకట్ రెడ్డి, మస్కూరి బంగారయ్య, బాలస్వామి గౌడ్, సలాం, రవి గౌడ్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 ఆర్థిక సాయం చేసిన మాజీ ఎంపిటిసి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలికే పహాడ్ గ్రామానికి చెందిన గుంటి కాశన్న అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ మందారత్నకుమారి తిరుపతిరెడ్డి పరామర్శించి ఓదార్చారు అనంతరం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు

## 1962 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జివికె ఈఏంఆర్ఐ 1962 నారాయణపేట జిల్లాకు సంబంధించిన నారాయణపేట మరియు మక్తల్ అంబులెన్స్ లను స్టేట్ 1962 ప్రాజెక్టు హెడ్ డాక్టర్ బగిష్ మిశ్రా గురువారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లోని వివిధ పరికరాలు,వాటి పని తీరు అదే విధంగా మందులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్ వచ్చిన వెంటనే 1962 సిబ్బంది తక్షణమే స్పందించి సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి అంబులెన్స్ 10 ట్రిప్పులు అదే విధంగా 20 పైన జంతువులకి సేవ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ మేనేజర్ రవి,ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్, డాక్టర్ వైష్ణవి ,మురళీ, పరావేట్ చంద్ర శేఖర్ , హెల్పేర్ వెంకట్ నారాయణ,శివ,కెప్టెన్ అశోక్, మహబూబ్ పాల్గొన్నారు.

## పాలమూరు జిల్లా ఎంపి ని సన్మానించిన మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పాలమూరు జిల్లా ఎంపీగా గెలిచిన తరువాత డి కె అరుణమ్మ మొట్టమొదటిసారిగా దామరగిద్ద మండలానికి విచ్చేసిన సందర్భంగా దామరగిద్ద మండల బిజెపి అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువతో సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గోపాల్ రావు మరియు బీజేవైఎం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి మరియు బీజేవైఎం మండల అధ్యక్షులు నారాయణ మరియు ఇతర కార్యకర్తలు వెంకట్ రాములు గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాములుని పరామర్శించిన సరిత, బిస్ కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణం ఓల్డ్ హౌసింగ్ బోర్డు చెందిన జోగులాంబ గద్వాల జిల్లా వాల్మీకి సంఘం మాజీ అధ్యక్షులు వైండింగ్ రాములు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన ఆయనను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. గద్వాల మాజీ మున్సిపల్ చైర్మెన్ బి స్ కేశవ్ పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుకున్నారు. వీరితో పాటు గంజిపేట శంకర్, ఇసాక్, మధుసూదన్ బాబు, కోటేష్, రాజు, సురేష్, రాముడు, జనార్దన్, జగదీష్, రాముయాదవ్, సీసాల వెంకట్ రెడ్డి, డి ర్ శ్రీధర్, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, పటేల్ శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, సద్దాలోని పల్లి గోపాల్, పెదొడ్డి రామకృష్ణ, కొండపల్లి ఈశ్వర్, ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## చిరుత దాడిలో దూడ(గేదె)మృతి భయాందోళనలో రైతులు



**లింగాల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని క్యాంప్ రాయవరం శివారులో చిరుత సంచరించి గేదె(బర్రె)దూడపై దాడి చేసి చంపిన సంఘటన గురువారం భయందోళనకు గురి చేసింది. బాధిత రైతు సూర శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం క్యాంప్ రాయవరం గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల సమీపంలో అడవికి అనుసరించి ఉన్న తన వ్యవసాయ పొలంలోని పశువుల కొట్టంలో గేదెలను (బర్ల)తో పాటుగా దూడను అక్కడే ఉంచి బుధవారం సాయంత్రం ఇంటికి వచ్చినట్లు తెలిపారు. గురువారం ఉదయం వెళ్లి చూడగా దూడ మృతి చెంది చెందినట్లు తెలిపారు.అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా బిట్ ఆఫీసర్ ఖాదర్ పాషా ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు నేలపైగల కాళ్ల గుర్తుల ఆనవాలను పరిశీలించి చిరుత పులిగా నిర్ధారించారు.అటవీ ప్రాంతంలో వేసవిలో వన్యమృగాలకు ఆహారం, నీరు దొరకడం కష్టంగా ఉంటుందని అన్నారు. ఈ సమయంలో వన్యమృగాలు గ్రామాల వైపు వచ్చే అవకాశాలు ఉంటాయని కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అప్పాయపల్లి, శ్రీరంగాపూర్,చెన్నంపల్లి, ఎర్రపెంట, పద్మన్నపల్లి, పాతదారారం, క్యాంపు రాయవరం, రాయవరం తదితర గ్రామాలు అటవీ ప్రాంతానికి అనుసరించుకొని ఉన్నాయని వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశువులు, మేకలు, గొర్రెల మందలను అటవీ ప్రాంతానికి మేత కోసం తీసుకెళ్లకపోవడం మంచిదని అన్నారు.

## ముగ్గురు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు ఖాయం బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురి బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం అని నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ ఒక ప్రకటనలో ధీమా వ్యక్తంచేశారు.నేడు కరీం నగర్ అదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ,కరీం నగర్ అదిలాబాద్ నిజామాబాద్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ,వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన పోలింగ్ బిజెపి అభ్యర్థులకు అనుకూలంగా జరిగిందనీ ఎమ్మెల్సీలుగా మల్క కొమురయ్య,అంజిరెడ్డి,పుల సరోత్తం గెలుపు ఖాయం అన్నారు.ఈ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఎప్పుడో కాడి వదిలేసింది అన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ హామీల అమలులో పూర్తిగా విఫలం అయిందని అన్నారు.సాక్షాత్తు సి ఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేయడంతో ఆపార్టీ సగం ఒడిపోగా ప్రచారంలో సి ఎం ఎమ్మెల్సీ ఒడినంత మాత్రాన తన ప్రభుత్వానికి వచ్చిన ముప్పు ఏమి లేదని నిర్వీరింగా మాట్లాడడంతో ఓటమిని ఒప్పుకున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిజెపిని పట్టభద్రులు,మేదావులు ఆదరించారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం అని విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు.

## బాలకేంద్రాన్ని బాలభవన్ గా అబ్ గ్రేడ్ చేయాలని ఎంపికి వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గత 40 సంవత్సరాలనుండి చిన్నారులకు వివిధ కళాంశాలో శిక్షణ నిస్తున్న పట్టణం లోని బాలకేంద్రంన్ని బాల్ భవన్ గా అబ్ గ్రేడ్ చేయాలనీ అదేవిదంగా సిబ్బంది జీతాలు అతి తక్కువ ఉన్నాయని జీతాలను పెంచాలని పార్లమెంట్ సభ్యులు డికే అరుణమ్మ కు బాలకేంద్ర సిబ్బంది వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి బాలకేంద్ర సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి సంగ నర్సింహులు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకుల తహసీల్దార్ ను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ఇటీవల అడ్డాకుల నూతన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన శేఖర్ ను గురువారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్క రించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విజమోహన్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి,వేగనాథ్,బుచ్చన్న, రాములు,మన్యం, రఘు శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోలికే పహాడ్ గ్రామానికి చెందిన గుంటి కాశన్న అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి మాజీ సర్పంచ్ సత్యాశీలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృకృథంతో రూపాయల పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేమాన్ వెంకటస్వామి ఉపాధ్యక్షులు రవి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్ పార్టీ నాయకులు నల్లవోతుల శివ వడ్డేమాన్ శివ సత్యం వడ్డేమాన్ స్వామి మహేష్ బాలస్వామి తదితరులున్నారు.

## హరీష్‌రావుకు ఘన స్వాగతం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీశైలం %ూాదీజ% టన్నెల్ ప్రమాద స్థల పరిశీలనకు విచ్చేసిన మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కు మండల పరిధిలోని శ్రీశైలం దాబా దగ్గర గురువారం బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు సీఎం రేవంత్ రెడ్డి చేతలతో కాకుండా మాటలతో కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు.

## నేడు డైల్ యువర్ డియం కార్యక్రమము



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణ మరియు కోస్గి పరిసర ప్రాంతాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేడు ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు డైల్ యువర్ డియం కార్యక్రమము నిర్వహించ బడునట్లు డిపో మేనేజర్ లావణ్య తెలియజేశారు. ఈ అవకాశమును ప్రయాణికులు ఫోన్ నెంబర్‌కు 7382826293కు ఫోన్ చేసి తగు సమస్యలు సలహాలు మరియు సూచనలను తెలియజేయవచ్చునిప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం - విద్యుత్శాఖ ఏఈ జానకిరాం నాయక్



**చారకొండ, మేజర్‌న్యూస్ :** మండలంలోని జూపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని తిమ్మాయిపల్లి, కమాల్ పూర్, సారంబండతండా జేపల్లి, దొడ్లపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలకు శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ జానకిరాం నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి 33 కేవీ సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం కొరకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం సమీపంలో నిర్మిస్తున్న శ్రీ ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటి ప్రాజెక్టు కొరకు గురువారం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు తో కలిసి డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ శ్రీ ఉమామహేశ్వర ప్రాజెక్టు సామర్థ్యం 2.5 టిఎంసిల నీరు, ఆయకట్టు 57,000 ఎకరాలకు సాగునీరు అందడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో ఏస్ ఈ విజయభాస్కర్ రెడ్డి, ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డీఈ, ఏఈ, కాంట్రాక్టర్లు, స్థానిక నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వెంక టరెడ్డి, గిరివర్ధన్ గౌడ్, స్థానిక సీనియర్ నాయకులు కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి





**మదనాపురం మేజర్ న్యూస్** : మదనపురం మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. దంతనూర్ గ్రామంలో 78 లక్షల నిధులతో (డ్రైనేజీలు, సిసి రోడ్లు పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ గారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని... గ్రామాల అభివృద్ధికి సంబంధించిన నిధులను కాళేశ్వరం కు మళ్ళించి, లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే సంవత్సరానికి కూలిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా పనిచేస్తుందన్నారు, బిఆర్ఎస్ పదేళ్ల పాలన లో దంతనూరు గ్రామంలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, గ్రామాలలో అభివృద్ధి పడకేసిందన్నారు. ఒకవైపు బిఆర్ఎస్ చేసిన అప్పులకు.. మిత్తిలు కట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ... ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు 78 లక్షల నిధులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని తెలియజేశారు. అదేవిధంగా లక్ష్మీపురంలో ఐమాక్స్ లైట్లు ప్రారంభించి. తిరుమలాయపల్లి,కొన్నూరు లో సిసి రోడ్ల, డ్రైనేజీలకు కు భూమి పూజ చేశారు. గోవిందహళ్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ...ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. ఒక్క గోవిందహళ్లి గ్రామంలోనే రైతులకు 58 లక్షల 75, 312 రూపాయల రుణమాఫీ చేశాం 100 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 102 కుటుంబాలకు 500 లకే సబ్సిడీ సిలిండర్, 35 మంది కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం, త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించబోతున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ హామీలు నెరవేర్చము. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని విధంగా రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశాం, 500 బోనస్ రైతుల అకౌంట్లలో వేశాం. బిఆర్ఎస్ పదేళ్లు చేయలేనిది ఒక్క సంవత్సరం లో చేసి చూపించాం. గత ప్రభుత్వం గోవిందహళ్లి గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వలేదు. రాష్ట్రాన్ని దోచుకుని, అప్పులు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం చిప్ప చేతికిచ్చింది అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సిడిసి చైర్మన్ గొల్ల బాబు, మండల అధ్యక్షుడు నాగన్న, వడ్డె కృష్ణ, జగదీష్, హనుమాన్ రావు, వడ్డే రాములు, టీసి నాగన్న, డైరెక్టర్లు, మాజీ,ఎంపిటిసిలు , మాజీ సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్





**పాలమూరు మేజర్ న్యూస్:** పదవ తరగతి విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా బాగా చదువుకొని పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే ఎంఎం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం గురువారం మహబూబ్ నగర్ పట్టణం , అప్పన్నపల్లి లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్ నియోజకవర్గ పదో తరగతి విద్యార్థుల కోసం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో 2డి 3 డి యానిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందజేస్తున్నారని చెప్పారు. పదవ తరగతి పరీక్షలకు సమయం చాలా తక్కువగా ఉందని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు . ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలకు ధీటుగా, కార్పోరేట్ స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆలోచనతో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను తయారు చేయించి ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా అందిస్తున్నారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిఎంఓ బాలు యాదవ్, మాజీ కౌన్సిలర్ రామాంజనేయులు, శివశంకర్, శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫౌసియా భాను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి రానీ యొద్దు : జిల్లాకలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రానున్న వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో మిషన్ భగీరథ బడ్జెట్ పన్నుల వసూలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిషన్ భగీరథ గురించి మాట్లాడుతూ గ్రామ గ్రామాన మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా అవు తున్నాయని వచ్చే వేసవిలో కూడా అలాగే సరఫరా చేయా లన్నారు. ఎక్కడైనా ఇబ్బం దులు ఉంటే తెలుపాలని అధికారులను ఆదేశించారు. వేసవి యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్లాలని తెలి పారు. ఈ సందర్భంగా నారా యణపేట, మక్తల్, కోస్గి, మద్దూరు మున్సిపాలిటీ కమిషనర్లను ఆయా మున్సి పాలిటీలలో త్రాగునీటి సరఫరాపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అలాగే బడ్జెట్ పై పన్నుల వసూళ్లపై మాట్లాడారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈ. ఈ.మిషన్ భగీరథ గ్రిడ్ పి.వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు మిషన్ భగీరథ అధికారులు ఏ.ఈ.డి.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757